




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 18 జూన్ 2025


# మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళిక ద్వారా ప్రతిపాదనలు

**- చిల్డ్రన్స్ పార్క్, ఎమ్మెల్యే కాంత్ కార్యాలయం ఏరియా వివిధ వార్డులను కలెక్టర్ విస్తృతంగా పరిశీలించారు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మిగతా 4లో

## రేళ్ల కుంట శిఖం భూముల కబ్జాపై విచారణ

◆ రంగంలోకి దిగిన ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ◆ సర్వే పాయింట్ల నిర్ధారణ, వారం రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిక




మిగతా 5లో

## 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనంపర

**- వార్డ్ నెంబర్ ౯, 10 ప్రాంతాల్లో సమస్యలపై సమీక్ష**



మిగతా 4లో

## జూలై నెల నుండి ఆధార్ నమోదు

**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మిగతా 5లో

# పేదల విద్యాభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ సహకారం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : నిరుపేద అనాథ పిల్లల విద్యాభివృద్ధికి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రిలయబుల్ ట్రస్టు చేస్తున్న సేవ అభినందనీయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ వి.ఆనంద్ అన్నారు.కుకునూరుపల్లి మండల పరిదిలో ఎల్లాయిగుడా గ్రామ శివారులో విజయలక్ష్మి మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో ఆశ్రయం పొందుతున్న 250 మంది విద్యార్థుల పోషణక,విద్యాభ్యాసానికి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన రూ.ఆరు లక్షల విలువైన నిత్యవసర సరుకులు, పాఠ్య పుస్తకాలు,రాత పుస్తకాలు ఆట వస్తువులు,ఫ్యాన్లు దుస్తులు కుర్చీలు కార్పెట్లు తువాళ్లు తదితర వస్తువులను ఆయన చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, అన్నదానం, విద్యాదానం ఎంతో గొప్ప వని అన్నారు.అన్నానికి అక్షరాస్యతకు దూరంగా ఉన్న నిరుపేదలను గుర్తించి వారి అభివృద్ధికి రిలయబుల్ ట్రస్టు సహాయం అందిస్తున్నందుకు అభినందించారు. మండల విద్యాధికారి సత్తయ్య మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమానికి, పాఠశాలల అభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ,అవసరంలో , బాధలో ఉన్నవారిని ఆదుకుంటే వారికి సేవ చేస్తే దేవుడు ఎంతో సంతోషిస్తాడని, వారిపై కరుణ చూపిస్తాడని అన్నారు. తాను మరికొందరు మిత్రులు కలిసి రిలయబుల్ ట్రస్టు స్థాపించామని చెప్పారు. తాము సంపాదించిన దాంట్లో కొంత డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. కరోనా కల్లోల సమయంలో వేల మందికి ఆహార పొట్లాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని చెప్పారు. ములుగు ప్రాంతంలో వరద బాధితులకు మంత్రి సీతక్కతో కలిసి సహాయ కార్యక్రమాలు చేపట్టామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అనాథ మానసిక వికలాంగులకు నిత్యవసర సరుకులు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాలు ఆట వస్తువులు పెన్నులు బ్యాగులు పంపిణీ చేసి పేద పిల్లలు చదువుకునేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దాతల సహకారాన్ని వినియోగించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని, ఈ సహాయాన్ని గుర్తుంచుకొని భవిష్యత్తులో మీరు సైతం పదిమందికి సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో స్టోన్ బ్రిడ్జ్ స్కూల్ వ్యవస్థాపకుడు క్యాలెబ్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను అరెస్టు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం

## - ఎబివిపి కార్యకర్తపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం : ఎబివిపి జాతీయ కార్యదర్శి శ్రవణ్ బి రాజ్



సిద్దిపేట:మేజర్ న్యూస్:తమ విద్యార్థి కార్యకర్తపై హత్యాయత్నం చేసిన రాజ్యాంగ వ్యతిరేక శక్తులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎబివిపి జాతీయ కార్యదర్శి శ్రవణ్ బి రాజ్ డిమాండ్ చేశారు.మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో ఎబివిపి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రవణ్ బి రాజ్ మాట్లాడుతూ...నిత్యం విద్యారంగ సమస్యలపై,దేశ,సామాజిక సమస్యలపై పోరాటం చేసే ఎబివిపి సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్యపై దాడి చేయడం బాధాకరమన్నారు.కొన్ని దుష్ట శక్తులకు మొదటి నుండి రాజ్యాంగం,ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. రాజ్యాంగ వ్యతిరేక శక్తుల చర్యలను ప్రశ్నించినందుకే ఆదిత్యపై పదునైన ఆయుధాలతో హత్యాయత్నం చేశారని మండిపడ్డారు.రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పినందుకు ఆదిత్యపై హత్యాయత్నం చేయడాన్ని ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎబివిపి కార్యకర్తలు ఎప్పుడూ కూడా తుపాకులకు,తాటాకు చప్పుల్లకు భయపడరని ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తుల వల్ల ఈ రాష్ట్రంలో 42 మంది ఎబివిపి కార్యకర్తలు బలైనప్పటికీ ఎక్కడా కూడా ధైర్యం కోల్పోకుండా విద్యార్థి లోకం కోసం ఇంకా ఎక్కువ పని చేసే ఏకైక పరిషత్ అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ అని చెప్పారు.కార్యకర్తలకు ఎబివిపి రాష్ట్ర శాఖ అండగా ఉంటుందని వెంటనే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక మంత్రి ఇలాకా అయిన హుస్నాబాద్ శివారు ప్రాంతలో ఈనెల 12 గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై నేటికీ స్థానిక మంత్రి స్పందించకపోవడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు,రాష్ట్ర కార్యసమితి సభ్యుడు వివేక్,రాష్ట్ర హాస్టల్ కో కన్వీనర్ పవన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫణీంద్ర,నగర కార్యదర్శులు పర్షరామ్,చరణ్,రాజ్,రాకేష్,రాహుల్, వసంత్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ
### : మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి





తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని 14 వ వార్డు లో మంగళవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మునిసిపల్ కమిషనర్ హాజరై ముగ్గుపోసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు, వంద రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుభ్రత,8 వ వార్డులో పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి శుభ్రపరచించారు, ఏడో వార్డులో తడి పొడి వేరు చేసే విధానాన్ని అవగాహన కల్పించారు, పురపాలక సంఘ కార్యాలయం యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, మరియు పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ప్రజలకు మెరూగైన సౌకర్యాలను కల్పించే మంచి ఉద్దేశంతో, ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా, మరియు కుక్కల దాడులనుండి కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు. మరియు మురికికాలువలు శుభ్రపరచడం .2వ వార్డులలో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగింది,9వ వార్డులలో వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయడం పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే,మరియు ఆన్లైన్ చేయడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ వెరిఫికేషన్, కార్యక్రమాలు మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి హౌసింగ్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏ ఈ స్మైలీ మాజీ వార్డ్ నెంబర్ దుర్గం నగేష్, మున్సిపల్ వాడు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కి సెగ తగిలేలా 17న రైల్ రోఖో

**- కాంగ్రెస్ కుల గణన అంతా తప్పుల తడకే - ఇది రాజకీయ వేదిక కాదు... మానవ హక్కుల వేదిక - బిసి బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి**

**- స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది - రిజర్వేషన్లు తేలకుండా ఎలక్షన్స్ పెడితే అడ్డుకుంటాం**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : బిసి బిల్లు చట్టబద్ధత కోసం ఢిల్లీకి సెగ తగిలేలా వచ్చేనెల 17న రైల్ రోఖో నిర్వహిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణన అంతా తప్పల తడక గా ఉందని ఆరోపించారు.మంగళవారం మెదక్ లో యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి లు సంయుక్తంగా కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.





ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఇది రాజకీయ వేదిక కాదు... మానవ హక్కుల వేదిక అని కవిత అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోందని,రిజర్వేషన్లు తేలకుండా ఎలక్షన్స్ పెడితే అడ్డుకుంటామని ఆమె హెచ్చరించారు.బీసీల గొంతుకగా తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ పనిచేస్తుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ సాధించేవరకు పోరాడుతామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. రాష్ట్రంలో ఉన్న బీసీలంతా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు శాసనాలు చేసే అసెంబ్లీ గడపను ఎక్కనివాళ్ళు ఎంతో మంది ఉన్నారనిఆవేదన వ్యక్తం చేశారు. బీసీల మీటింగ్ కు ఎందుకు పోతారు అని అగ్రవర్ణాలు బెదిరి స్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఇది కేవలం రాజకీయ వేదిక కాదని మానవ హక్కుల వేదికగా పేర్కొన్నారు. బీసీ మేధావులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు అడగకపోతే భవిష్యత్తులో తీరని నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మనం కొట్లాడితేనే కామారెడ్డి డిక్లరేషన్ అసెంబ్లీలో, మండలిలో పాస్ చేయించానన్నారు. ఆనాడే విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరు బిల్లులు పెట్టాలని కోరామని, కానీ కొంత



మంది ఎగతాళి చేశారని గుర్తు చేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రెండు బిల్లులు పెట్టిన విషయాన్ని గమనించాలన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలో బీసీ బిల్లు గురించి మాట్లాడాలని, ఢిల్లీకి బిల్లు పంపిన మాకు సంబంధం లేదని కాంగ్రెస్ అనడం విడ్డురంగా ఉందన్నారు. మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని, బీసీ బిల్లు పై బీజేపీ మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెదక్ వచ్చే బీజేపీ ఎంపీని బీసీ బిల్లు గురించి ప్రశ్నించాలని చెప్పారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనకు చిత్తశుద్ధి లేదన్నారు. కుల గణన కరెక్ట్ ఉంటే గ్రామాల్లో పంచాయతీల వద్ద అన్ని కులాల వారి వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు.బీసీ బిల్లు సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. కేంద్రం దృష్టికి బీసీ బిల్లు వెళ్లాలంటే 17జులైన రైల్ రోకో చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామని చెబుతుందని, బీసీ రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వకుండా ఎన్నికలకు పోతే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పుడు అందరం కలిసి పోరాడితేనే బీసీ బిడ్డల కాళ్ళ వద్దకు పదవులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్, పలు కుల సంఘాల నేతలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# మహిళల్లో పెరుగుతున్న మూత్రసమస్యలు



▶▶ అవగాహన లేమితో దీనిపై మాట్లాడని మహిళలు ▶▶ 35 ఏళ్లు దాటినవారిలో కనపడుతున్న సమస్య ▶▶ తగిన చికిత్సతో పరిష్కారం సాధ్యమే ▶▶ ఏఐఎన్‌యూ యూరాలజిస్ట్ డాక్టర్ సారికా పాండ్యా

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన దేశంలో మహిళల ఆరోగ్యం గురించి.. అందు లోనూ మూత్ర సంబంధిత సమస్యల గురించి దాదాపుగా ఎవరూ మాట్లాడరు.దేశ వ్యాప్తంగా వేలాది మంది మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య స్ట్రెస్ యూరినరీ ఇన్‌కాంటినెన్స్ (ఎస్‌యూఐ).అంటే పొట్ట భాగంపై ఒత్తిడి పడినప్పుడు మూత్రాన్ని ఆపుకోలేకపోవడం. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, నవ్వినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు వీరికి అప్రయత్నంగానే మూత్రవిసర్జన అయిపోతుంది. కానీ చాలా తక్కువమంది మాత్రమే ఈ విషయంలో వైద్యుల ను సంప్రదిస్తారు. కరీంనగర్ జిల్లాలో 35 ఏళ్లు దాటిన 552 మంది మహిళలను పరీక్షించగా వారిలో 10% మందికి మూత్ర సమస్యలు ఉన్నాయి.ఇందులో 57% మంది తమకు పొట్టపై ఒత్తిడి వస్తే మూత్రం ఆగట్లేదని చెప్పారు. అంటే, ఈ ప్రాంతంలో ఎస్‌యూఐ సమస్య తీవ్రంగా ఉందని తెలుస్తోంది. ఈ సమస్య, దాని పరిష్కార మార్గాల గురించి విస్తృతంగా చర్చించుకోవాల్సిన అవసరం ఉందని హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కు చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సారికా పాండ్యా తెలిపారు. జూన్ 16 నుంచి 22వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తం గా ఇన్‌కాంటినెన్స్ వీక్ జరుపుకొంటున్న సందర్భం గా ఈ విషయం గురించి ఆమె పలు విషయాలు తెలిపారు.

సమస్య సాధారణమే.. పట్టించుకోరు

35 ఏళ్లు దాటిన ప్రతి ముగ్గురిలో ఒకరికి ఎస్‌యూఐ సమస్య ఉంటుందని ప్రపంచవ్యాప్త పరిశోధనలు చెబుతున్నాయి. తెలంగాణతో పాటు మన దేశంలోని ఇతర ప్రాంతాల్లో అవగాహనరాహిత్యం,పదిమందీ లో.. బెరుకు కారణంగా చాలామంది మహిళలు ఈ లక్షణాలను దాచిపెడతారు. ఫలితంగా వాళ్లు ఇబ్బంది పడుతూ ఒంటరిగా మిగిలిపోతారు.

ప్రధాన సమస్యలు: కటిసంబంధ కండరాలు బలహీనపడడం వల్ల ఈ సమస్య వస్తుంది. అందుకు కారణాలు

లిఎక్కువసార్లు గర్భం దాల్చి పిల్లలను కనడం

లి మెనోపాజ్,లిఊబకాయం,లి పెల్విక్ శస్త్రచికిత్సలు

లిదీర్ఘకాలంగా వదలని దగ్గు,దీర్ఘకాలంగా మలబద్ధకం,

ఎస్‌యూఐ ఉన్న మహిళలు నీళ్లు తాగరు, నలుగురితో కలవరు, చివరకు నడవడం లాంటి వ్యాయామాలు కూడా మానేస్తారు. దాంతో వారి శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. తెలంగాణలో ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల మూత్రసంబంధ ఆరోగ్యంపై అవగాహన చాలా తక్కువ. ఇది వయసుతోపాటే వచ్చే సమస్య అని సరిపెట్టుకుని చాలామంది ఎస్‌యూఐ గురించి మాట్లాడరు. దానికితోడు చిన్న పట్టణాల్లో యూరాలజీ సేవలు అంతగా లేకపోవడంతో అసలు చూపించుకోరు. త్వరగా గుర్తించి తగిన చికిత్స చేస్తే ఈ సమస్య తగ్గి, జీవన నాణ్యత చాలా మెరుగుపడుతుంది. అయితే హైదరాబాద్ లాంటి నగరాల్లో అత్యాధుని క యూరాలజీ సేవలు అందుతున్నాయి. ఏఐఎన్‌యూ లాంటి చోట్ల మహిళల కోసం ప్రత్యేక సేవలు కూడా అందిస్తున్నారు.

వ్యాధి నిర్ధారణ, చికిత్స: ఈ వ్యాధి నిర్ధారించడానికి వైద్యపరమైన చరిత్ర, భౌతిక పరీక్షలు, కొన్నిసార్లు యూరోడైనమిక్ స్టడీస్ లాంటి ప్రత్యేక పరీక్షలు చేయాలి. ఎస్‌యూఐ ఏ దశలో ఉన్నా తగిన చికిత్సతో నయం చేయొచ్చు. ముందుగా బరువు తగ్గించడం, ద్రవాల నిర్వహణ, బ్లాడర్‌కు ఇబ్బంది కలిగించే పదార్థాలు తినకపోవడం, కొన్నిరకాల వ్యాయామాల ద్వారా కటి కండరాలను బలోపేతం చేయడం, ప్రత్యేకంగా యూరోగైనకాలజీ సంబంధిత ఫిజియోథెరపీ, కొన్ని కేసుల్లో మందులు వాడడం, ఇవన్నీ ఫలితమివ్వని తీవ్రమైన కేసుల్లో అయితే శస్త్రచికిత్సలు కూడా ఉన్నాయి. స్లింగ్ సర్జరీతో దీర్ఘకాలం పాటు ఉపశమనం లభిస్తుంది. దీనివల్ల మహిళలు మళ్లీ సాధారణ జీవనం గడపొచ్చు.

నిశ్శబ్దాన్ని ఛేదించాలి: మూత్ర సంబంధిత సమస్యలు కూడా ఇతర అనారోగ్యాల లాంటివే నని గుర్తించి,వాటి గురించి మాట్లాడేలా మహిళల ను ప్రోత్సహించాలి.సిగ్గుతోనో, భయంతోనో ఈ లక్షణాలు చెప్పకపోతే అవి ఎక్కువ అవుతాయి. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే వైద్యులు, గైనకాలజిస్టులు ఈ లక్షణాలను గుర్తించడంలో కీలకపాత్ర పోషించాలి. వారు అవసరాన్ని బట్టి యూరాలజిస్టు వద్దకు పంపాలి.

ఎందుకు మాట్లాడరంటే.. చిన్నవయసు నుంచే అమ్మాయిలకు మన శరీరంలోని విషయాల గురించి మాట్లాడకూడదని నేర్పిస్తారు.అందుకే ఇలా దగ్గినప్పుడో.. తుమ్మినప్పుడో లేదా బాగా నవ్వినప్పుడో మూత్రం లీకవుతున్న విషయం గురించి ఎవరికీ చెప్పుకోలేరు. కొన్నిసార్లు సిగ్గు, భయం వారిని ఆపుతాయి. ఇది సామాజికంగా ఇబ్బంది పెట్టే సమస్య కావడంతో చివరకు కుటుంబసభ్యులు, జీవిత భాగస్వాములతో కూడా చర్చించరు. ఇలా మాట్లాడకపోవడం వల్ల చికిత్స వరకు వచ్చే అవకాశాలే తగ్గిపోతున్నాయి. ఈ లక్షణాలను ఎవరికి వారే గుర్తించగలరు. అవి ప్రారంభమైనప్పుడే వైద్యులను సంప్రదిస్తే సాధారణ పరిష్కారాలతోనే సరిపోతుంది. కొంతమంది గుర్తించినా శస్త్రచికిత్స అవసరం అవుతుందన్న భయంతో ఆగిపోతారు.

ఎస్‌యూఐ లక్షణాలు.. యూటీఐ లక్షణాలు ఒకటేనని పొరబాటు: చాలామంది మహిళలు ఎస్‌యూఐ లక్షణాలను యూటీఐ లేదా వయసు వల్ల వచ్చే ఇతర లక్షణాలలో ఒకటిగా పొరబడతారు. ఇందుకోసం నిపుణులైన వైద్యులు పూర్తిస్థాయిలో పరీక్షలు చేస్తే అది ఎస్‌యూఐ అవునా కాదా అన్న విషయం తెలుస్తుంది. లీకేజి ఏ సమయంలో వస్తోంది, ఏ పని చేసినప్పుడు వస్తోందన్న విషయాలను బట్టి వైద్యులు సరిగా చెప్పగలరు. దగ్గుతో కూడిన స్ట్రెస్ పరీక్షలు, లేదా బ్లాడర్ అల్ట్రాసౌండ్ స్కానింగ్‌తో కూడా ఎస్‌యూఐని నిర్ధారించవచ్చు.

బీమా సదుపాయం : ఎస్‌యూఐ చికిత్సలు, ముఖ్యంగా శస్త్రచికిత్సలకు బీమా సదుపాయం ఉంది. వైద్యపరంగా అది తప్పనిసరని నిర్ధారించినప్పుడు వైద్యబీమాతో చేయించుకోవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్యబీమాల్లోనూ ఇది కవర్ అవుతుంది.

మానసిక సమస్యలకూ కారణం: ఎస్‌యూఐ ఉన్నవారికి ఆందోళన,కుంగుబాటు ఎక్కువవు తాయి.దానివల్ల జీవన నాణ్యత దెబ్బతిని, క్రమం గా మానసిక సమస్యలకూ ఇది కారణం అవుతుం ది .నలుగురిలో కలవలేకపోవ డం, పెళ్లిళ్ల లాంటి కార్యక్రమాలకు వెళ్లలేకపోవడం, చివరకు లైంగిక కార్యకలాపాల్లో పాల్గొనలేకపోవడం లాంటి సమస్యలు ఉంటాయి.దీంతో కుటుంబ సంబంధాలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. చాలామంది దీనివల్ల పనులు మానేసుకుంటున్నారు. కొంతమంది బరువు పడితే మూత్రవిసర్జన అవుతుందన్న భయంతో లైంగిక జీవనానికి దూరమవుతున్నారు. ఇది ఒక్కోసారి విడాకులకూ దారితీస్తోంది.

పురుషులూ గమనించాలి: ఇంట్లో మహిళలకు.. వారు తల్లి, భార్య, అక్క,చెల్లి ఎవరైనా కావచ్చు.. వాళ్లకు ఇలాంటి సమస్య ఉందేమోనన్న విషయాన్ని ఇంట్లో మగవాళ్లు గుర్తించాలి. వాళ్లతో చర్చించాలి. వారికి అవసరమైన తోడ్పాటు అందించాలి. స్వయంగా వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి. ఇది కూడా శరీరంలో వచ్చే ఒక రకమైన అనారోగ్యమేనని గుర్తించి దానికి సరైన సమయంలో చికిత్స చేయించాలి. అప్పుడే వారి జీవన నాణ్యత మెరుగుపడుతుంది. అలాగే 35 ఏళు దాటిన మహిళలు సాధారణ వైద్య పరీక్షలకు వెళ్లినప్పుడు వైద్యులు కూడా ఈ లక్షణాలు ఉన్నాయేమో ప్రశ్నించి తెలుసుకోవాలి.

## దేశ వ్యాప్తంగా 178 కేసుల్లో నిందతులైన 37 మంది నిందితులను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: దేశంలోని తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక,ఢిల్లీ,మహరాష్ట్ర,కేరళ,ఛత్తీస్‌ఘఢ్,మణిపూర్,హర్యానా,ఓడిశా, తమిళనాడు, బీహర్,రాజస్థాన్, పాండిచ్చేరి, ఉత్తర్‌ఖండ్,జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్,వెస్ట్ బెంగాల్,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న ఘరానా మోసగాళ్ళను నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఎంతో చాకచక్యంతో వ్యవహారించి,ఏకంగా 37 మంది మోసగాళ్లను అరెస్టు చేసి,వారివద్దనుంచి 14,54,57,129లను వసూలుచేసి,బాధితులకు రీఫండ్‌ను చెల్లించడం జరిగిందని నగర సైబర్ క్రైమ్ డిప్యూటీ కమీషనర్ తెలిపారు. పలువురు బాధితులకు ఈ మోసగాళ్ళు ప్రైవేట్ వెల్త్ మేనేజ్‌మెంట్‌లో డబ్బులు జమచేస్తే అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ వాట్సప్ యాప్ గ్రూప్‌లో తగిన ప్రకటనచూసి ఏంతో మంది బాధితులు ఈయాప్‌లో చేరి,విచ్చలవిడిగా డబ్బులు జమాచేసి,చివరికి నిండా వె నా స పో వ డ ంతో, పలువురు బాధితులు నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో నగర సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి సైబర్ మోసగాళ్ళ భరతంపట్టి, దేశ వ్యాప్తంగా ఏకంగా 37 మంది మోసగాళ్లను అరెస్టు చేసి,వారివద్దనుంచి కొంతమేరకు డబ్బులు రికవరీచేసి,బాధితులకు రీఫండ్‌ను అందజేయడంతో, బాధితులు ప్రత్యేకంగా నగర సైబర్ క్రైమ్ పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.



ABOVE ACCUSED PHOTOS RELATED TO PRESS NOTE OF DCP CYBER CRIME HYD

## ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించిన గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌: ఉస్మానియా ఆసుపత్రిని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలోని పలు వార్డుల్లోకి వెళ్ళి నేరుగా రోగులనుకల్సి ఆసుపత్రిలో డాక్టర్లనుంచి లభించే వైద్య సేవల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా వార్డులను,ఫార్మసీ కేంద్రాలనుకూడ సందర్శించారు. అనంతరం రాజాసింగ్ మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యాధికారులు,రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని,ఇక్కడి ఆసుపత్రిని గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో కొత్త ఆసుపత్రిని కడతామని చెబుతున్నారని,ఈ ఆసుపత్రి కట్టాలంటే మరో నాలుగు ఏళ్లు పడుతుందని,ప్రస్తుతం సుదూర ప్రాంతాలనుంచి వైద్యంకోసం వచ్చే రోగులకు ఉస్మానియాలో సరియైన వసతి సౌకర్యాలుగాని, సరియైన మందులుగాని, వైద్య సేవలుగాని లభించలేని పరిస్థితి నెలకుందన్నారు. మార్చ్యూరీ ప్రాంగణంలో వీపరీతమైన దుర్వాసన వ్యాపించడంతో, రోగుల సహాయకులు తీవ్ర భయాందోళనకు గురిఅవుతున్నారని,ఉస్మానియా ఆసుపత్రికి వైద్యంకోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేదిశగా డాక్టర్లు,సిబ్బంది తమవంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. మహ్మద్ రఫీ,డాక్టర్లు,బి.జె.పి. నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 19న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవలే పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృాఎష్ణ మాదిగ సన్మాన సభకు ప్రజలు భారీగా తరలి రావా లని ఎమ్మెస్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశాపగా రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ కోరారు. మంగళవారం మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్పీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ..వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19 న హైదరాబాద్ లోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృాఎష్ణమాదిగకు ఘనంగా సన్మానం చేయబో తున్నామని తెలిపారు. వికలాంగుల సమస్య లపై రాజీలేని పోరాటం చేసిన నేత మంద కృాఎష్ణ మాదిగ అని కొనియాడారు. ఇందుకు వికలాంగుల సమాజం కృాఎతజ్ఞతగా మంద కృాఎష్ణ మాదిగకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పా టు చేసిందన్నారు. ఈ సభకు యావత్ వికలాంగుల సమాజం పాల్గొని విజయవం తం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షుడు బత్తిని శివ మాదిగ, ఎర్రోళ్ల నర్సింగ్ మాదిగ, వీహెచ్ పీఎస్ నాయకులు పయ్యా వుల రాములుయాదవ్, గణేష్,అజ్రత్ రెడ్డి, మీరలా సుశీల, కేబీ జయహరి తదితరులు పాల్గొన్నారు

# మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళిక ద్వారా ప్రతిపాదనలు

## – చిల్డ్రన్స్ పార్క్, ఎమ్మెల్యే కాంత్ కార్యాలయం ఏరియా వివిధ వార్డులను కలెక్టర్ విస్తృతంగా పరిశీలించారు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక ద్వారా ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏరియా, వివిధ వార్డులను కలెక్టర్ విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గారి



కృషితో మున్సిపాలిటీ అభివృద్ధికి CDME గ్రాంట్ ద్వారా భారీ ఎత్తున నిదులు మంజూరు చేయడానికి , మేజర్ రోడ్స్, డ్రైన్స్, నిర్మాణాలకు సంబంధించి ప్రబుత్వనికి ప్రతిపాదనలు సిద్ధం చేయమని చేపడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత అంశాలను పరిగణలోకి తీసుకుని అవసరమైన ప్రాంతాలలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండేవిధంగా వీటికి సంబంధించి ప్రతిపాదనలో సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మరలా ఒకసారి మ్యాప్ ద్వారా అభివృద్ధి పనుల ప్రతిపాదనకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తద్వారా తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డి. ఈ మహేష్, ఏ. ఈ నితిన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరు క్రాంతికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ ల బదిలీ పక్రియ లో బాగంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వల్లూరు క్రాంతి నీ మంగళవారం వారి కార్యాలయంలో కలిసి వీడ్కోలు మరియు శుభాకాంక్షలు తెలిపిన నారాయ–ణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారి వెంట తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి : మంత్రి వివేక్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని రాష్ట్ర మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.మంగళవారం డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి నేతృత్వంలోని బృందం హైదరాబాద్లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “జిల్లాలో పార్టీ బలాన్ని పెంచేలా గ్రామ స్థాయికార్యకర్తలు కృషి చేయాలి. అన్ని స్థానాల్లో కాంగ్రెస్ విజయాన్ని సాధించేందుకు సమిష్టిగా ముందడుగు వేయాలి,” అని అన్నారు.

త్వరలో సంగారెడ్డికి పర్యటనకు వస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ పాల్గొన్నారు.

# పెట్రోల్ తక్కువ పోస్తే ఫిర్యాదు చేయవచ్చు: తూనికలు కొలతల అధికారి అనిల్ కుమార్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో ఎక్కడైనా తక్కువ పరిమాణంలో ఇంధనం పోస్తే దాన్ని నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి అనిల్ కుమార్ తెలిపారు.

ఆయన నేతృత్వంలో సంగారెడ్డి జిల్లాలోని పలు పెట్రోల్ బంకుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “జిల్లాలో మొత్తం 132 పెట్రోల్ బంకులు ఉన్నాయి. వీటిలో ఎక్కడైనా తక్కువ పెట్రోల్ పోసినట్టు అనుమానం వచ్చినా లేదా నిర్ధారణ అయినా, వినియోగదారులు నేరుగా 86085 71733 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చు” అని తెలిపారు. తనిఖీల సమయంలో కొన్ని బంకుల్లో సూక్ష్మ లోపాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. అవసరమైతే కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో టీచర్ కొడుకు



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచే దిశగా ఉపాధ్యాయుడు తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉపాధ్యాయులు లోకానికి ఆదర్శప్రాయంగా నిలిచాడు. వివరాల్లోనికి వెళితే మండల పరిధిలోని పొడిచెన్ పల్లి గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ నాకు నాగుసాని పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నాడ మెదక్ లో నివాసం ఉంటున్నాడు. తన కుమారుడు కళ్యాణ వర్ధన్ ను మంగళవారం నాడు ఒకటో తరగతిలో చేరిపించినాడు ప్రతిరోజు ఉద్యోగరీత్యా పాఠశాలకు వచ్చేటప్పుడు తన కుమారుని వెంట తీసుకొని వస్తున్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే సామాన్య ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఉద్దేశంతోనే తమ కుమారుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నానని శ్రవణ్ కుమార్ తెలిపారు. దీంతో ఆయన్ని పలువురు గ్రామ–స్తులు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా గ్రామ దేవతలకు బోనాల జాతర ఉత్సవాలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో గ్రామ దేవతల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఉత్సవాల్లో బొడ్రాయికి పాలాభిషేకం, అమ్మ వార్లు, ఊరడమ్మ మహంకాళి అమ్మవారు కు బోనాలు సమర్పించారు గావు రంగాలు పోతరాజుల విన్యాసాల మధ్య ఘనంగా కొనసాగాయి ఈనెల 15 నుంచి 18 వరకు శివశక్తులు శిగాలు పోతరాజు విన్యాసాలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ మహాదేవి నవీన్, మాజీ తాజా ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, నాయకులు జిన్నా నాగరాజు, జిన్నా నవీన్ , భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. 16వ రోజు జరిగిన కార్యక్రమాల్లో కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి పాల్గొని స్థానికులకు సేంద్రియ ఎరువుల తయారీ విధానం పై అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త తో సేంద్రియ ఎరువును తయారు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రత ఆరోగ్యం వంటి అంశాల తోపాటు సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులను కోరారు. పరిశుభ్రమైన మున్సిపాలిటీగా బొల్లారాన్ని తయారు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, శనిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, ఏఈ కిష్టయ్య, పరిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన డిసిసి అధ్యక్షురాలు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




సంగారెడ్డి మేజర్ న్యూస్: రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రిని టీజీఐఐసీ చైర్ పర్సన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, నూతనంగా నియామకమైన పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాటు అనంత కిషన్ హైదరాబాద్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా మంత్రిగా, జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా చోటు దక్కించుకున్న తొపాజి అనంత కిషన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ పర్యటన

## వార్డ్ నెంబర్ 9, 10 ప్రాంతాల్లో సమస్యలపై సమీక్ష

సంగారెడ్డి:మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం స్థానిక వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన 9వ వార్డ్, 10వ వార్డ్‌లలో విభిన్న ప్రాంతాలను సందర్శించి, ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, మురుగు కాలువల నిర్వహణ, వీధి దీపాల పని తీరు వంటి



అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న మురుగు కాలువల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. పర్యటన సందర్భంగా స్థానిక



ప్రజలు తమ సమస్యలను కమిషనర్‌కు వినిపించగా, ఆయన తక్షణమే స్పందించారు. కొన్ని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి వార్డ్ లో రోజూ చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యక్రమం కేవలం కాగితాల్లోనే కాకుండా ప్రాక్టికల్ గా అమలవ్వాలి. ప్రతి ఇంటికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉంది," అని అన్నారు.

ఈ పర్యటనలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ మెంబర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల్లో కమిషనర్ పర్యటన మంచి స్పందనను తెచ్చుకుంది.

# రేళ్ల కుంట శిఖం భూముల కబ్జాపై విచారణ

**- రంగంలోకి దిగిన ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు - సర్వే పాయింట్ల నిర్ధారణ, వారం రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిక**




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని రెళ్ల కుంట శిఖం భూములను కాపాడాలని కోరుతూ స్థానికులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుల మేరకు జిల్లా ఉన్నతాధికారుల సూచన మేరకు తహసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు మంగళవారం ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారుల ఆధ్వర్యంలో రేళ్ళ కుంటను తనిఖీ చేసి తదుపరి చర్యలకు పూనుకున్నారు. సర్వే సంఖ్య 71లో ఆకృతి అపార్ట్మెంట్ల పేరిట కుంట శిఖం భూములను ఆక్రమించి బహుళ స్థాయి భవనాలను నిర్మించిన నేపథ్యంలో అధికారుల బృందం విచారణకు దిగింది. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సిబ్బంది కుంట శిఖం భూముల పాయింట్లను నిర్ధారించారు. కుంట ను ఆక్రమిస్తూ అక్రమ కట్టడాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని విచారణ అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ సంయుక్తంగా వెల్లడించారు. కాగా కుంట శిఖం భూముల నిర్ధారణ విచారణ పూర్తీ చేసి ఉన్నతాధికారులకు వారం రోజుల్లో నివేదిక అందజేస్తాం.కుంట శిఖం భూములు కబ్జాకు గురైతే తగు విధంగా సర్వే రిపోర్టులు తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. చెరువులు కుంటల పరిరక్షణకు అన్ని విధాలా పటిష్టమైన చర్యలు



తీసుకుంటామన్నారు. శిఖం భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు జరిగాయని రుజువైతే క్రిమినల్ చర్యలు తప్పవుఅన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేష్, రవి, ఇరిగేషన్ సిబ్బంది బాలయ్య, స్థానికులు పాల్గొన్నారు.

# కేజీబీవీ భవనాల ఆధునికీకరణకు రూ.1.48 కోట్లు మంజూరు

## సంగారెడ్డి జిల్లా లో 17 బ్లాకులకు నూతన రూపం




సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలోని 17 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) భవనాల ఆధునికీకరణకు పాఠశాల విద్యాశాఖ రూ. 1.48 కోట్ల నిధులను విడుదల చేసిందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నిధులతో పెయింటింగ్, మేజర్, మైనర్ మరమ్మతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సదుపాయం, సివిల్ వర్కులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.ఇప్పటికే భవనాల పరిశీలన పూర్తి చేసిన తరువాత అవసరమైన పనులపై ప్రణాళిక రూపొందించామని, గడువులోపు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణంలో, మరింత అనుకూలంగా బోధన జరిగేలా ఈ అభివృద్ధి పనులు దోహదపడతాయని అన్నారు.

ప్రభుత్వం విద్యా రంగాన్ని మెరుగుపరచేందుకు నిధులను సమర్థంగా వినియోగిస్తున్నందుకు జిల్లా విద్యాశాఖ అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# తూప్రాన్‌లో ప్రైవేట్ పాఠశాలలపై 6 బస్సుల సీజ్!

**- తూప్రాన్ ఎస్సై శివానందం**

**- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు**




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేసినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు, ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తో కలిసి తనిఖీలు చేసినట్లు వివరించారు, వివరాల ప్రకారం ఫిట్నెస్, టాక్స్ చెల్లింపులు చేయని ఒలంపియా ఇంటర్నేషనల్ స్కూల్ 4 బస్సులు ఐడియల్ స్కూల్ ఒక్కొక్కటి 1 అక్షర స్కూల్ కి చెందిన ఒక్కొక్క 1బస్సులు సీజ్ చేసినట్లు వివరించారు, ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మేరకు ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు సరైన సమయానికి ఫిట్నెస్ మరియు టాక్స్ చెల్లింపులు చేయాలని చేయని యెడల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వలేము కాబట్టి తప్పనిసరిగా ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు పాటించాలని ఆయన పేర్కొన్నారు.

# జూలై నెల నుండి ఆధార్ నమోదు

**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :జూలై నెల నుండి ఆధార్ నమోదు, జనన ధ్రువీకరణ పత్రం మంజూరికి సంబంధించి స్పెషల్ డ్రైవ్ ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ కార్యాలయ వీడియో సమావేశ హాల్ నందు జిల్లాస్థాయి స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ DLAMC సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్.డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన దైనందిన జీవితంలో ఆధార్ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు నమోదు ప్రక్రియలో ఎదుర్కొంటున్న లోపాలు, ఆధార్ ధృవీకరణ మొదలైన వివిధ సమస్యలను సమావేశంలో చర్చించారు. అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సంబంధించి ఆధార్ ఎన్రోల్మెంట్ కాని వారి వివరాలను తయారు చేయాలని,జూలై నెల నుండి స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆధార్ ఎన్రోల్మెంట్, బర్త్ సర్టిఫికెట్ సంబంధించి సమగ్ర ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సంక్షేమ అధికారి హైమావతిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్, డిపిఓ యాదయ్య, పోస్టల్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్లో లో ఉన్న పనుల్ని పూర్తి చేయాలి

## గజ్వేల్ పెగ్నాపురం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు దేవరపల్లి మనోహర్ యాదవ్





కాంగ్రెస్ పార్టీ నాయకులకు తన పార్టీ సిద్ధాంతాన్ని నిరూపించుకోవాలనుకుంటే 42 శాతం రిజర్వేషన్లు కల్పించి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి. ఉన్న పనులను పూర్తి చేయించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి..

వికసిత భారతదేశపు అమృతకాలం, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలైన నేపథ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డులో ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు మొక్కను నాటి 11 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలనను వివరిస్తూ సాహసేపేతమైన నిర్ణయాలను అలాగే పథకాలపై ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు పర్యటనలకే పరిమితమయ్యారు తప్ప పనుల పరిష్కారానికి దారి చూపడం లేదు గత బిఆర్ఎస్ నాయకుల మాదిరిగా పనుల పరిష్కారానికి కృషి చేయడం లేదు మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం సర్వస్వం పోగొట్టుకొని వచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో గతంలో స్వయంగా ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించి ప్రజల సమస్యలు తీరుస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నాం కానీ శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు స్వాతంత్ర్యం అనంతరం.. మొదటి సారి జనగణనతో పాటు కులగణన చేయాలని చారిత్రాత్మక జనాభాసేకరణ చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 34 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ నియమిత సిబ్బంది తో జరగనున్న ఈ జనాభాసేకరణ వలన దేశంలోని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో తీసుకోవాల్సిన ప్రాధాన్యతలకు నూతన ఒరవడి ఏర్పడుతుంది.

ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు మైస విజయ్, చేన్నోజి నీరజ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి కోశాధికారి లింగంపల్లి హరి, బిజెపి నాయకులు చీల్వేరి కుంకుమ రాణి, దుబ్బకంట భక్త మాల, ఏర్రవల్లి రాజు, రాజేశ్వర్ చారి, స్వారాజ్యలక్ష్మి, మైస స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్ పై చర్యలు తీసుకోవాలి

**- సంతోషి సేవా పరిషత్, హైందవ సోదరీమణుల ఆధ్వర్యంలో**

**- చిలకలూరిపేట పాస్టర్ షాలెం రాజు పై గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**



గజ్వేల్, మేజర్ న్యూస్ : మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని మంగళవారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో సంతోషి సేవా పరిషత్, హైందవ సోదరీమణుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా చిలకలూరిపేట చర్చ్ పాస్టర్ షాలెం రాజు మీద వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అనరాని మాటలు అనడం మాకు ఎంతో బాధగా అనిపించిందని, ఇలాంటి మాటలు మాట్లాడి మా మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళలను కించపరుస్తూ, మహిళలు పాటించే ఆచార వ్యవహారాలపై అసభ్యకరంగా మాట్లాడిన పాస్టర్ షాలెం రాజు వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కౌడిపల్లి మండల గ్రామాల వ్యాప్తంగా వికటిస్తున్న పారిశుధ్యం

## : మండల బిఅర్ఎస్ అధ్యక్షుడు సారా రామా గౌడ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల గ్రామాల వ్యాప్తంగా పారిశుధ్యం వికటించి అధ్వానంగా తయారైంతుందని తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని మండల బిఅర్ఎస్ అధ్యక్షుడు సారా రామా గౌడ్ అన్నారు. ఈ విషయమై స్థానిక స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ను మంగళ వారం నాడు కలిసి వివరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల%శీ%లో దాదాపుగా అన్ని గ్రామాల్లో పలు వీధులలో రోడ్లపైనే చెత్త పేరుకుపోయిందనీ, కాలువలలో మురుగు పారక దోమలకు నిలయంగా మారి వ్యాధులకు కారణమవుతున్న దోమలు సంచరిస్తున్నాయి అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రతిరోజూ తిరగాల్సిన చెత్త ట్రాక్టర్ తిరగడం లేదనీ, ఎందుకని అడిగితే నిధుల సమస్య అని తెలియజేయడం జరిగిందనీ అన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి ఇబ్బందులు ఏవైనా ఉంటే తక్షణమే అధికారులు చర్యలు చేపట్టి సమస్యలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకునేవారు.

కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినప్పటి నుంచి గ్రామాల్లో సర్పంచుల పాలన కరువై అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించిన సమస్యలు ఎవరికి



చెప్పుకోవాలి అనే తికమకలో గ్రామాల్లో ప్రజల దుస్థితి నెలకొందనీ ఆయన దుయ్యబట్టారు. అసలే అప్పుడప్పుడు భారీ వర్షాలు మొదలు కావడంతో దీనికి తోడు పారిశుధ్య లోపాలతో ప్రతి గ్రామాల్లో వీధుల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీనివల్ల డెంగు మలేరియా ప్రజలు రోగాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అధికారులు తక్షణమే మేల్కొని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలనీ, ఇలా ఐతే సమస్యలు ఎలా తీరుతాయానీ ఆయన స్పెషల్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. వెంటనే స్పందించి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ పారిశుధ్య%శీ% విషయంలో తగు చర్యలు తీసుకుంటామని అలాగే పంచాయితీ సిబ్బందికి తెలియచేసి ఎలాంటి ఇబ్బదులూ రాకుండా చూస్తామని పేర్కొన్నారు. కానీ నిధుల కొరత ఉన్న మాట వాస్తవమేనని అందుకే చెత్త ట్రాక్టర్ ప్రతీ రోజు తిరగడం లేదని అన్నారు. నిధుల విషయం గురించి పై అధికారులకు ఏప్పటికప్పుడు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ తో పాటు మండల పంచాయతీ ఆఫీసర్ కలిముల్ల కూడా ఉన్నారు.

# రెండు రోజుల్లో చట్ట రీత్యా చర్యలు తీసుకోకపోతే

## రెవెన్యూ, అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం

**- గత పది సంవత్సరాలుగా మొర పెట్టుకున్న వేల్మకన్నగ్రామస్తులు**

**- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**: మాజీ సర్పంచ్ రాజేందర్, గ్రామస్తులు**



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామ శివారులో ఉన్న 447సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయం లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదని గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారుల వద్ద మొర పెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, సతీష్ మరియు వెల్మకన్న గ్రామస్తులు మంగళవారం నాడు సర్వే నంబర్ 447 లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ కౌడిపల్లి గ్రామానికి చెందిన మోతీలాల్ గౌడ్ గతంలో సర్వే నంబర్ 447లో 3 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ అసైన్డ్ పట్టా భూమినీ నిబంధనలకు విరుద్ధంగా పట్టా నమోదు చేయించు కోవడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు. వెల్మకన్న గ్రామ శివారులో ఉన్న 447సర్వే నంబర్ లో ఒకే కుటుంబానికి ఒకే సర్వే నవంబర్ లో మూడు సార్లు పంచనామా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. భూమి లేని నిరుపేదలకు కాస్తులో ఉన్న అసైన్డ్ భూమికి పంచనామా చేసి ప్రభుత్వ అసైన్డ్ పట్టా ఇవ్వాలని నిబంధనలు ఉన్నాకూడా 2009 వరకు 20 గుంటల భూమి కూడా కాస్తులో లేకున్నా కూడా రాజాకీయ నాయకుల అండదండలతో, రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్లను, రాళ్ళతో గుట్టలతో కూడిన ప్రభుత్వ భూమికి అసైన్ మెంట్ పట్టాను ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ మరియు గ్రామ ప్రజలు ధ్వజమెత్తారు. ఈ విషయంలో గతంలోను ఎన్ని సార్లు అధికారులకు విన్న వించుకున్న ప్రయోజనం లేకపోయిందని ఈ సంద్భంగా దుయ్యబట్టారు. ఈ రోజు కోట్ల విలువైన భూమిని అడ్డ దారిలో అసైన్ మెంట్ పట్టా పొంది వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి జేసిబి తో రాళ్ళను, చెట్లను, మొక్కలను ధ్వంసం చేస్తున్న మోతీలాల్ పైన చట్టరీత్యా చర్యలు తీసుకుని వెల్మకన్న గ్రామానికి చెందిన నిరుపేదల ఇండ్ల స్థలాల కోసం లేదా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఇట్టి భూమిని కేటాయించాలని రాజేందర్ మరియు గ్రామస్తులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, సతీష్ ప్రజాపతి, లక్ష్మణ్, అశోక్, శేఖర్, రవి సాగర్, వినోద్, సామెల్, ప్రభాకర్, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మరియు శ్రీ స్వామీ వివేకానంద యువజన సంఘం యువకులు పాల్గొన్నారు.

# ఏ ఖర్చు లేకుండా

## భూభారతి సమస్యల పరిష్కారం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు ఈ కార్యక్రమంలో రైతు సమస్యలపై 150 పైగా అప్లికేషన్ అందినట్టు సమాచారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి రెవెన్యూ సదస్సు భూమికి సంబంధించిన సమస్యలు ఏ ఖర్చు లేకుండా రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సు రైతులు తమకు చెందినటువంటి భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎటువంటి ఖర్చు లేకుండా సమస్యలను పరిష్కరిస్తుందని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి తో పాటు డిటి నాగవర్ధన్ ఆర్ ఐ ప్రభాకర్ తోపాటు సిబ్బంది రైతులు కొల్చారం గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇథియోపియా టు హైదరాబాద్‌కు విమానం



## భారత్‌తో బలోపేతమైన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ బంధం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆఫ్రికా ఖండంలో అతిపెద్ద విమానయాన సంస్థ,.ప్రపంచం లో శరవేగంగా విస్తరిస్తున్న ఎయిర్‌లైన్ బ్రాండ్ అయిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ భారతదేశం లోని హైదరాబాద్‌కు నేరుగా ప్యాసింజర్ సర్వీస్ మొదలుపెట్టింది. వారానికి మూడుసార్లు నడిచే ఈ విమాన సర్వీసును ఆడిస్ అబాబా బోల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ప్రభుత్వ సీనియర్ అధికారులు,రాయబారులు, విశిష్ట అతిథులు, విమానయాన రంగానికి చెందిన సభ్యుల సమక్షం లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు.ఈ కొత్త మార్గం ద్వారా..ఆఫ్రియా,భారతదేశాల మధ్య కనెక్టివిటీ మరింత బలోపేతం అవుతుంది .ప్రయాణికులకు మరింత సుఖవంతమైన ప్రయాణ ఆప్షన్లు దొరుకుతాయి.

విమానాల వివరాలు ఇలా ఉంటాయి..

ఈటి 682 ఆడిస్ అబాబా (ఎడిడి) నుంచి హైదరాబాద్ – సోమ,బుధ,శనివారాలు

ఈటి 683 హైదరాబాద్,ఆడిస్ అబాబా, మంగళ, గురు, శనివారాలుఈ కొత్త మార్గాన్ని అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా ఇథియోపియన్ఎయిర్లైన్స్ గ్రూప్ సీఈఓ మెస్ఫిన్ తస్యూ మాట్లాడుతూ, "హైదరాబాద్ నగరానికి మా కొత్త సర్వీసును ప్రారంభిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. భారతదేశంలో మా విమానాలు నేరుగా వెళ్లే ఐదో నగరం అవుతుంది. విమాన సర్వీసులు అందించడంతో పాటు ఈ కొత్త విమానం ఇరు దేశాల మధ్య వాణిజ్య,పర్యాటక బంధాలను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందని మేం బలంగా నమ్ముతున్నాం అన్నారు.ఈ మార్గంతో ప్రయాణికుల రవాణా సేవలు మరింత సుఖవంతం అవుతాయి. దాంతో పాటు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ భారత్

, ఈ ప్రాంతంలో తన నెట్‌వర్క్‌ను మరింత విస్తరించేందుకు కొత్త అవకాశాలు పొందుతుంది. ఆఫ్రికాలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన మేం..అంతర్జాతీయ స్థాయి సేవలు అందిస్తున్నాం. వివిధ దేశాల మధ్య బలమైన భాగస్వామ్యాలను నెలకొల్పేందుకు పెరుగుతున్న డిమాండును తీర్చడానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. భారత్ లోఢిల్లీ, ముంబై,బెంగళూరు, అహ్మదాబాద్ ,చెన్నై.. ఈ ఐదు నగరాలకు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ వారానికి 50కి పైగా ప్రయాణికుల, కార్గో విమాన సర్వీసులు నడిపిస్తోంది. ఇప్పుడు హైదరాబాద్‌కు కొత్త ప్రయాణికుల విమాన సర్వీసు ప్రారంభించడంతో భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుని, పెరుగుతున్న డిమాండుకు తగిన సేవలు అందిస్తుంది. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేని ప్రయాణాన్ని అందిస్తుంది.

# అధికారులతో కలిసి హఫీజ్‌పేట్‌లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఫ్లైఓవర్ ,ఈర్ల చెరువులో,ఆర్టీసీ కాలనీ మంజీరా రోడ్డులో, నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను జిహెచ్ఎంసీ కమిషనర్క ర్ణన్ ,డిసి మోహన్ రెడ్డి ,జిహెచ్ఎంసీ ఇంజినీరింగ్ ఎస్సీ శంకర్ నాయక్ ,డిఈ శ్రీదేవి,ఏఈ ప్రతాప్,అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,వి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ,హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,డివిజన్ అధ్యక్షురాలు రేణుక,రమణమూర్తి,కనకమామిడి నరేందర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్, రవి కుమార్,కరుణాకర్ గౌడ్,సంగారెడ్డి,పద్మ రావు, కనకారెడ్డి, కృష్ణ,శరత్,ప్రశాంత్, వినయ్, కార్తిక్ గౌడ్, ఆంజనేయులు,బంగారు బాబు, ఆంజనేయులు, సాయి యాదవ్, మల్లేష్,దయాకర్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,లక్ష్మణ్,నర్సింగ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాన్సర్ సర్వైవర్స్ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: క్యాన్సర్‌ను జయించిన వారి స్ఫూర్తిని, ధైర్యాన్ని సత్కరిస్తూ మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ జూన్ నెలను ' క్యాన్సర్ సర్వైవర్స్ మంత్' గా ఘనంగా నిర్వహించింది. "సెలబ్రేటింగ్ ది సూపర్ హీరోస్" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ విజేతలు,వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, మరియు ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మితాలీ అగర్వాల్ (తెలంగాణ నేషనల్ ప్రైడ్, బ్యూటీ ఐకాన్ %–% మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత 2025)సుమంతి చూరుకంటి (క్యాన్సర్ ఫైటర్,గృహిణి) హాజరయ్యారు. వారి వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ,క్యాన్సర్‌తో పోరాడి గెలిచిన ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తినిచ్చే ప్రసంగాలు చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ వైద్య నిపుణులు క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక విధానాలపై విలువైన సమాచారాన్ని అందించారు.డాక్టర్ ప్రవీణ్, క్యాన్సర్ చికిత్సలో ఎదురయ్యే సవాళ్లను వివరిస్తూ, రోగులకు సంపూర్ణ ల సమగ్ర చికిత్సా విధానం ఎంత ముఖ్యమో చెప్పారు. డాక్టర్ ప్రశాంత్, రేడియేషన్ ఆంకాలజిస్ట్,చిన్నపిల్ల ల కోసం సరికొత్త రేడియేషన్ పద్ధతుల పురోగతులను వివరించారు.ఈ పద్ధతులు చికిత్స సమయంలో మరియు తర్వాత వారి జీవన నాణ్యతను ఎలా మెరుగుపరుస్తాయో తెలిపారు.డాక్టర్ రవి చందర్, సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్,మినిమల్ ఇన్వేసివ్, రోబోటిక్ సర్జరీల ప్రయోజనాలను వివరించారు. ఈ పద్ధతుల వల్ల మెరుగైన ఫలితాలు,త్వరితగతిన కోలుకునే అవకాశాలు ఎలా ఉంటాయో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ క్యాన్సర్‌పై అవగాహనను పెంపొందించడం, ఆధునిక చికిత్సా విధానాలను ప్రజలకు తెలియజేయడం,క్యాన్సర్‌నుజయించడం సాధ్యమే" అనే సందేశాన్ని బలంగా చాటి చెప్పింది.

## అధికారుల నిర్లక్ష్యంతో దుర్గంధ వాసనలో లక్ష్మీ నగర్ వాసులు





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజ్ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బీజేపీ నాయకులు ,కాలనీ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయగా వారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోన్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను నిలదీస్తామని ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, గణేష్, జితేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివ రెడ్డి,రాము,పాపయ్య, పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాహితి పద్మ ప్రియ కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : ప్రముఖ నాట్య గురువు జ్యోతి రెడ్డి శిష్యురాలు కూచిపూడి కళాకారిణి సాహితి పద్మ ప్రియ కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన జ్యోతి కళాక్షేత్రం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఐఆర్ఎస్ జనరల్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (ఇన్వెస్టిగేషన్) డైరెక్టర్ ఆనంద్ రాజేశ్వర్ బైవార్ ఐఆర్ఎస్, ప్రొఫెసర్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (సెంట్రల్) ఆర్వి రెడ్డి ఐఆర్ఎస్ ప్రొఫెసర్ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (ఇన్వెస్టిగేషన్)రాజ్ గోపాల్ శర్మ, మానస, బాబు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాహితి పద్మ ప్రియ, జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతూ .. చిన్నతనం నుంచే కూచిపూడి డ్యాన్స్ పై మక్కువతో 6 సంవత్సరాల వయసులోనే నృత్యాన్ని ప్రారంభించి అరంగేట్రం ప్రదర్శన ప్రదర్శించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు. సభకు ముందు సాహితి పద్మ ప్రియ ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు?

### -ప్రజా పతినిధులు అండదండలు -పట్టించుకోని జిల్లా పంచాయతీ అధికారులు
### -లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం - కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముని దేవుని పల్లి. మన్ సాన్ పల్లి. మహ్మదాపూర్. గంగారం. కొండాపూర్. గ్రామాల రెవెన్యూ శివారులలో వందల ఎకరాలు వెంచర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. తాత్కాలిక అనుమతులతో పనులు చేస్తున్న పంచాయతీ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన జిల్లా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. మండల పరిధిలోని వెంచర్లకు గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకున్నా చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి అంతర్గత రహదారులు గ్రామ పంచాయతీకి ఇవ్వవలసిన 10 శాతం భూమిని కూడా కొన్ని వెంచర్లు ఇవ్వకుండా ఎదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నాయి. గత కొన్ని రోజులుగా వార్తాపత్రికలలో అక్రమాలపై వార్తలు ప్రచురించిన జిల్లా స్థాయి అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి మండల పరిధిలోని అక్రమ నిర్మాణాలను తనిఖీ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## భూంపల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న
## : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### - 9000 కోట్లు రైతు భరోసనిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
### - రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసిలు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి



దుబ్బాక/అక్బర్ పేట భూ%శీ%పల్లి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1034 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగిందని. దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసిలు ఎంపీటీసీలు గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూడున్నర సంవత్సరాలు ప్రజా ప్రభుత్వం ఉంటుందని ప్రజలకు మేలు చేసే అనేక కార్యక్రమాలను దుబ్బాక నియోజకవర్గం లో చేపడుతామని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అని 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో 21,000 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదని తెలిపారు. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలను ఇస్తుందని అలాగే భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12 వేల రూపాయలు ఇస్తుందని తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని తెలియజేశారు. ఆ సన్న వడ్లను బియ్యంగా మార్చి పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వమని అన్నారు. రైతులు సన్న బియ్యం పండించాలని ఈ సందర్భంగా రైతులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాజీ ఎంపీటీసీలు అబ్బుల ఉ మారాణి బాలా గౌడ్ మంద చంద్ర సాగర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్ మండల నర్సింలు మాజీ సర్పంచులు గుండా శంకర్ పోతారం అనసూయ ప్రతాప్ పెరిక మధు మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత ఫిషర్మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేర్ పల్లి స్వామి ఎర్రోళ్ల స్వప్న బాలరాజు కూడవెల్లి డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్ ఫుదోజి ప్రభాకర్ చారి కడవెరుగు నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి కడవెరుగు రమేష్ కడవెలుగు జగన్ బొమ్మల శ్రీధర్ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్కును అందజేసిన
## : దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక/అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో రైతు పంజాలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుమారుడు పంజా మహేందర్ కు రైతు బీమా చెక్కు ఐదు లక్షల రూపాయలు అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాజీ ఎంపీటీసీలు అబ్బుల ఉమారాణి బాలా గౌడ్ మంద చంద్ర సాగర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్ మండల నర్సింలు మాజీ సర్పంచులు గుండా శంకర్ పోతారం అనసూయ ప్రతాప్ పెరిక మధు మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత ఫిషర్మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేర్ పల్లి స్వామి ఎర్రోళ్ల స్వప్న బాలరాజు కూడవెల్లి డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్ ఫుదోజి ప్రభాకర్ చారి కడవెరుగు నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి కడవెరుగు రమేష్ కడవెలుగు జగన్ బొమ్మల శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలపై సంగారెడ్డి ఎస్పీకి వినతి

సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లా పోలీస్ స్టేషన్ల వద్ద దివ్యాంగులకు అవసరమైన వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం దివ్యాంగుల సంఘం ప్రతినిధులు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “పోలీసు స్టేషన్ల వద్ద వీల్‌చైర్ వినియోగదారుల కోసం ర్యాంపులు, ప్రవేశ సౌకర్యాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే వీటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది” అని పేర్కొన్నారు. వినతిని స్వీకరించిన ఎస్పీ పరితోష్ పంకజ్ సమస్యను పరిశీలించి తగిన చర్యలుతీసుకుంటామని భరోసా ఇచ్చారు.




## అనంత సాగర్ అంగన్ వాడి కేంద్రంలో అక్షరభ్యాసం



కొండాపూర్: అనంతసాగర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అంగన్వాడీ టీచర్ లు సామూహిక అక్షరబయాసం అక్షరాభ్యాసం చేయించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిర అంగన్వాడీ టీచర్లు సునంద , అరుణ, రేఖ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ :విద్యుత్ షాక్ తో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ మునిగేపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని మునిగేపల్లి నాణ్య నాయక్ తాండకు చెందిన కాట్రోత్ జైపాల్ సక్ర్య నాయక్ చెందిన ఎద్దు తన వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిందని తెలిపారు సుమారు 50,000 వరకు నష్టపోయామని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## ఇసుక కుప్పలు సీజ్

పాపన్నపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆరేపల్లి శివారులో మంజీర నది నుండి తరలించి నిల్వచేసిన ఇసుక కుప్పలను మంగళవారం సీజ్ చేసినట్లు ఎమ్మార్వో సతీష్ కుమార్ తెలిపారు. ఆర్ ఐ నాగరాజు ఆధ్వర్యంలో సుమారు 20 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశామన్నారు. ఆక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ఉచిత వైద్య శిబిరం



రామచంద్రపురం మేజర్ న్యూస్ :తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ప్రాంణంలో పేదలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ ఆధ్వర్యం లో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి
కొల్లూరులో కేర్ ఆండ్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మరియు అందరికీ భోజన సదుపాయాలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి , శ్రీనివాస్,సాయివెంకట హర్ష, మహిళ సంఘం తరపున అంజలి, అనసూయ, అలివేలు, ఊర్మిల, సి. హెచ్.సతీష్ గౌడ్, పి. సతీష్ గౌడ్ , డాక్టర్లు పృథ్వీ, సాహిత్, కల్పన, నర్సింగ్ స్టాఫ్ విభాగానికి చెందిన స్వాతి, భార్గవి, రోహిత, శిల్ప, పవిత్ర, ల్యాబ్ టెక్నీషియన్స్ మహేష్ ఫార్మసీ విభాగానికి చెందిన లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు అత్యధిక సంఖ్య లో పాల్గొని మెగా హెల్త్ క్యాంప్ ను విజయవంతం చేసారు.